క్లుప్తంగా

ప్రతిష్టా మహోత్సవాలు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వరస్వామి వారి ఆలయ ప్రాంగణంలోని నవగ్రహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు రెండోరోజుకు చేరుకున్నాయి. నూతన యాగశాలలో బుధవారం ఆలయ అర్చకులు, వేద పండితులు మండపూజలు, మూలమంత్ర హవనం, అధివాసాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు ఎల్‌డీ.ప్రసాద్, వైదిక కమిటీ సభ్యులు కోటప్రసాద్ పర్యవేక్షించారు. సాయంత్రం మండప పూజలు, హారతి, ప్రసాద వితరణలు జరిగాయి. ప్రతిష్టా కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఉదయం 7–52 గంటలకు నవగ్రహ ప్రతిష్ట, యంత్ర ప్రతిష్ట జరుగుతాయని ఆలయ అర్చకులు తెలిపారు.

పనులు పరిశీలించిన సీపీ

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): పాలప్రాజెక్టు క్వార్టర్స్ వద్ద రూ.4.5కోట్లతో చేపట్టిన కొత్తపేట పోలీస్‌స్టేషన్ భవనం పనులను నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు బుధవారం పరిశీలించారు. నూతన భవనానికి సంబంధించి జరుగుతున్న ఫైల్ క్యాప్స్ పనులను పరిశీలించి, ఇంజినీరింగ్ అధికారుల నుంచి వివరాలు అడిగితెలుసుకున్నారు. ఈ జీ+3 భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

టీబీ నివారణపై అవగాహన



వించిపేట(విజయవాడపశ్చిమ): ప్రధానమంత్రి టీబీ ముక్తి భారత్ అభియాన్ లక్ష్యంగా అందరూ కృషి చేయాలని షేక్ రాజా సాహెబ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌సూపరింటెండెంట్ డాక్టరు శివప్రసాద్ పిలుపునిచ్చారు. కొత్తపేటలోని షేక్ రాజా సాహెబ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో బుధవారం టీబీ వ్యాధి నియంత్రణ, నివారణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు టీబీ వ్యాధి లక్షణాలు, చికిత్స విధానంపై అవగాహన కల్పించారు. టీబీ ప్రాణాంతక వ్యాధి కాదని, అవగాహక కలిగి ఉంటే ఆ వ్యాధి బారినుంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది, మలేరియా, కొత్తపేట టీబీ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈత పోటీల్లో ప్రతిభచూపిన విద్యార్థిని



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఇటీవల జరిగిన 11వ జాతీయ అంతర జిల్లాల స్విమ్మింగ్ పోటీలలో పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థిని ఎస్.వర్షిత సత్తా చాటినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శరవణకుమార్ తెలిపారు. నరసరావుపేటలోని ఎస్ఎస్ఎన్ కాలేజీలో ఇటీవల జరిగిన ఈ పోటీల్లో వర్షిత 200మీటర్స్ ఫ్రీస్టయిల్‌లో మూడో స్థానం, 200 మీటర్స్ బాక్ స్ట్రోక్ విభాగంలో రెండో స్థానం, 400 మీటర్ల ఫ్రీస్టయిల్‌లో రెండో స్థానం కైవసం చేసుకున్నట్లు వివరించారు. వర్షిత, క్రీడా విభాగ అధ్యాపకులు ఎం విక్టర్ జాన్సన్‌ను కళాశాల కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్ అభినందించారు.

ముగిసిన ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు



మధురానగర్(విజయవాడసెంట్రల్): దావు బుచ్చయ్యకాలనీ శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారి మందిరం వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం లోక కల్యాణార్థం స్వామివారి కల్యాణం, శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని, భక్తిశ్రద్ధలతో పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాలను ఆలయ అర్చకులు అంగలూరి రంగాచార్యులు, ఆలయ ధర్మకర్త పద్మావతి పర్యవేక్షించారు.

నాడు ఎన్టీఆర్‌కు.. నేడు ప్రజలకు..

- వెన్నుపోటులో సిద్ధహస్తుడు చంద్రబాబు
- వైఎస్సార్ సీపీ నిరసనను అడ్డుకోవాలని కుయుక్తులు
- ఎన్నికల హామీలను అమలుచేయలేని దిక్కుమాలిన కూటమి ప్రభుత్వం
- పశ్చిమ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా 'వెన్నుపోటు దినం'
- భారీగా తరలివచ్చిన పార్టీ నేతలు, ప్రజలు
- హాజరైన వెలంపల్లి, ఆసిఫ్, భాగ్యలక్ష్మి



వెన్నుపోటు దినం ర్యాలీలో పాల్గొన్న వెలంపల్లి శ్రీనివాసరావు, షేక్ ఆసిఫ్, రాయన భాగ్యలక్ష్మి, నేతలు



ర్యాలీలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు

వన్‌టౌన్ (విజయవాడపశ్చిమ): నాడు ఎన్టీ రామారావును వెన్నుపోటు పొడిచి గద్దెనెక్కిన చంద్రబాబు నేడు అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ప్రజలకు అదేతీరులో మోసం చేసి వెన్నుపోటు పొడిచి పాలన చేస్తున్నారని వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలంపల్లి శ్రీనివాసరావు నాయకత్వంలో 'వెన్నుపోటు దినం' కార్యక్రమాన్ని నియోజకవర్గంలో నిర్వహించారు.

తొలుత వైఎస్సార్ విగ్రహానికి నివాళి

తొలుత 40వ డివిజన్ ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్డులోని ఎస్ కన్వెన్షన్ వద్ద ఉన్న వైఎస్ విగ్రహానికి వెలంపల్లి శ్రీనివాసరావు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఆసిఫ్, మేయర్ రాయన భాగ్యలక్ష్మితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరి భవానీపురంలోని వివిధ ప్రాంతాల మీదుగా ముందుకు సాగుతూ పశ్చిమ తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు.

మిన్నంటిన నినాదాలు

చంద్రబాబు డౌన్‌డౌన్, జోహార్ వైఎస్సార్, వర్ధిల్లాలి జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వం, కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ అమలు చేయాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ కార్యకర్తలు, నేతలు, ప్రజానీకం ర్యాలీలో ముందుకు సాగారు. ర్యాలీ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకున్న తరువాత అక్కడ తహశీల్దార్‌ను కలిసి వెలంపల్లి శ్రీనివాసరావు ఇతర నేతలతో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు.

హామీలిచ్చి..మోసం చేసి..

రాష్ట్ర ప్రజలను వెన్నుపోటు పొడిచి దొంగ మాటలతో తప్పుడు హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబుకు పరిపాలన చేసే అర్హత లేదని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. ప్రజల భావన మేరకు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో నిరసనలు తెలియజేస్తుంటే ఇక్కడ బుద్ధిలేని బుద్దా వెంకన్న అధికారంలో ఉండి తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని ఇచ్చి నాటకాలాడుతున్నారని ఆరోపించారు. గతంలో రక్తంతో తనకు ఎమ్మెల్యే టికెట్ కావాలని, ఎంపీ టికెట్ కావాలని లేఖ రాశారని గుర్తు చేశారు. బుద్దా వెంకన్న సంగతి తెలిసి చంద్రబాబు, లోకేష్ అతని పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు.

నిరసన అడ్డుకునేందుకు కుయుక్తులు..

ప్రజల నిరసనను అడ్డుకోవాలని అనేక కుయుక్తులు పన్నారన్నారు. పోలీస్ వారు సహకరించారని వాళ్లు చెప్పిన ప్రకారం రూట్ మ్యాప్ మార్చుకొని వాళ్ళు చెప్పిన విధంగా సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవడం జరిగిందన్నారు. ఎండ పెరగాలి వైఎస్సార్ సీపీ నిరసన కార్యక్రమం విజయవంతం అవకూడదని అనేక కుతంత్రాలు చేసినా ప్రజలు, పార్టీ శ్రేణులందరూ నడుం బిగించి వేల మంది ఈ రోజు రోడ్ల మీదకు వచ్చారన్నారు.

నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వైఎస్సార్ సీపీ ఇచ్చిన పిలుపు మేరకు నగరంలో జరిగిన 'వెన్నుపోటు దినం' కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. ఆయా డివిజన్ల నుంచి ఊరేగింపుగా భవానీపురం ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్డుకు చేరుకున్నారు. బ్రాహ్మణవీధిలోని 52వ డివిజన్ పార్టీ శ్రేణుల ర్యాలీని పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలంపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ 52వ డివిజన్ ఇన్‌చార్జి తంగెళ్ల రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. 53వ డివిజన్ పార్టీ శ్రేణుల ర్యాలీని శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్‌బోర్డు మాజీ సభ్యుడు గురుమహంతు మహేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు అన్వర్, మంజు తదితరులు పాల్గొన్నారు.

కాలక్షేపం చేస్తున్న కూటమి

ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు తదితర నాయకులు మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలక్షేపం చేస్తున్నారన్నారు. అభివృద్ధి పేరుతో రూ.లక్షా 50 వేల కోట్లకు పైగా అప్పులు తీసుకొచ్చారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం ఈ సంవత్సర కాలంలో రాష్ట్రంలో ఒక్క పథకం కూడా అమలు చేయలేదని, ఇచ్చిన పెన్షన్‌లో ఎన్నో అవకతవకలు చేసి తొలగించారన్నారు. రైతు భరోసా, ఫీజు రీయింబర్స్‌మెంట్, మహిళలకు చేయూత, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఎగ్గొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

హామీలు అమలు చేసేవరకు పోరాటం..

రానున్న రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే మరింత తీవ్రంగా పోరాటాలు, ఉద్యమాలు చేస్తామన్నారు. సుపరిపాలన మొదలై ఏడాదయిందని జనసేన సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. పథకాలు ఆపినందుకు టపాసులు కాల్చడం జనసేనకే చెల్లిందన్నారు. రాష్ట్ర ప్రజలు కూటమికి పరిపాలన ఎందుకు ఇచ్చారు, ముగ్గులేసుకోవడానికి అధికారం ఇచ్చారా..? అని ప్రశ్నించారు. త్వరలోనే రాష్ట్ర ప్రజలే కూటమి ప్రభుత్వానికి ముగ్గులేపించే రోజులు దగ్గరపడ్డాయన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఆసిఫ్, కార్పొరేటర్లు బండి పుణ్యశీల, మండేపూడి చటర్జీ, యరడ్ల ఆంజనేయరెడ్డి, షేక్ రెహమాతున్నీసా, యరడ్ల ఆంజనేయరెడ్డి, ఎండీ ఇర్ఫాన్, బాపతి కోటి రెడ్డి, శిరంశెట్టి పూర్ణచంద్రరావు, ఎలకల చలపతిరావు, పార్టీ డివిజన్ ఇన్‌చార్జ్‌లు తంగెళ్ల రామచంద్రరావు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు తోలేటి శ్రీకాంత్, కర్నాటి రాంబాబు, గౌస్ మొహిద్దీన్, సీనియర్ నాయకులు షేక్ హయత్, గోదావరి బాబు, దాసి జయప్రకాష్ కెనడీ, రాష్ట్ర అనుబంధ విభాగ అధ్యక్షులు బొందిలి నరేంద్ర సింగ్, బూదాల శ్రీనివాసరావు, కేసరి కృష్ణారెడ్డి, బాజీ బాబా, నజీర్, దొడ్డా రాజశేఖర్ రెడ్డి, అబ్దుల్ ఘని చిచ్చా, సయ్యద్ అతీక్, కేసరి సుబ్బారెడ్డి, గురుమహంతు మహేష్, పిళ్లా సూరిబాబు, మజ్జి శ్రీనివాసరావు, కూరాకుల నాగ, ఐతా కిషోర్, షేక్ మస్తాన్, తనబుద్ధి చంద్రశేఖరరెడ్డి, విశ్వనాథ రవి, తుపాకుల గురుమూర్తిరెడ్డి, వెన్నం రజని, బొమ్మ మధు, గ్రంధి రమేష్, బంకా చాము, నిరీష్, శరత్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మార్వోకు వినతిపత్రాన్ని అందిస్తున్న నేతలు



53వ డివిజన్‌లో ర్యాలీలో పాల్గొన్న గురుమహంతు మహేష్, నాయకులు



బ్రాహ్మణవీధిలో ర్యాలీని ప్రారంభిస్తున్న వెలంపల్లి

బీఆర్టీఎస్, ఎర్రకట్ట రహదారుల అభివృద్ధికి చర్యలు



కలెక్టర్ లక్ష్మీశతో చర్చిస్తున్న వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర

పటమట(విజయవాడతూర్పు): నగరంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం బుధవారం పర్యటించారు. బీఆర్టీఎస్ రోడ్డు నిర్మాణం, ఎర్రకట్ట రోడ్ విస్తీర్ణ పనులపై ప్రస్తుత స్థితిగతుల వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ.. గుణదల నుంచి సత్యనారాయణ పురం వరకు ఉన్న బీఆర్టీఎస్ రోడ్డును రైల్వే స్టేషన్ వరకు పొడిగించేందుకు అవసరమైన చర్యలపై, నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న రోడ్డుపై స్పష్టత, రైల్వే అధికారుల భాగస్వామ్యంతో చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు. రైల్వే సమన్వయంతో ఈ రోడ్డును పూర్తి చేస్తే, రైల్వే స్టేషన్ వరకు మెరుగైన రహదారి కనెక్షన్ లభిస్తుందన్నారు. ఎర్రకట్ట వద్ద రానున్న రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు, రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్, విస్తీర్ణం పనుల్లో ప్రభావితమవుతున్న ఇళ్ల వివరాలపై అధికారులు సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజినీర్ ఆర్.శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ఇన్‌చార్జి చీఫ్ మెడికల్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ బాబు శ్రీనివాస్, డాక్టర్ అన్నపూర్ణ, డెప్యూటీ సిటీ ప్లానర్ సుభాష్ చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్‌బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు సురేఖ, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫెన్సింగ్ ఏర్పాటు పనులు ప్రారంభం



భవానీపురం(విజయవాడపశ్చిమ): విద్యాధరపురం 38వ డివిజన్ పరిధిలోగల హిందూ స్మశానవాటిక ముందున్న ఖాళీ స్థలం చుట్టూ చేపట్టిన ఫెన్సింగ్ ఏర్పాటు పనులను స్థానిక కార్పొరేటర్ షేక్ రెహమతున్నీసా బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్మశానవాటిక ముందు నగరపాలక సంస్థకు చెందిన స్థలం ఖాళీగా ఉండటంతో కొంత మంది వ్యక్తులు ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కృష్ణానదీ తీరాన జలవనరులశాఖకు చెందిన స్థలాన్ని ఇప్పటికే ఒక కుటుంబానికి చెందిన వ్యక్తులు ఆక్రమించుకుని షెడ్‌లు, షాపులు నిర్మించుకున్నారన్నారు. వారిలో ఒకరు తమ షాపుల ఎదురుగా (స్మశానవాటిక ముందు) ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ స్థలాన్ని కబ్జా చేసేందుకు చదును చేయించారన్నారు. దీంతో హిందూ స్మశానవాటిక ముందున్న ఖాళీ స్థలం ఆక్రమణలకు గురి కాకుండా రూ.4.40లక్షలతో ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో ఉన్న ఇరిగేషన్ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఎస్‌కె హయాత్ షరీఫ్, విశ్వనాధ రవి, గురుమహంతు మహేష్, ఎస్‌కె నజీర్, దాదా భాయ్, ఎస్‌కె ఇర్ఫాన్, రాంపిళ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి పరిరక్షణతోనే పర్యాటక అభివృద్ధి

భవానీపురం(విజయవాడపశ్చిమ): మొక్కలను నాటడం ద్వారా ప్రకృతిని పరిరక్షించడం ద్వారా అందరూ పర్యాటక రంగం అభివృద్ధికి దోహదపడిన వారవుతారని ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పర్యాటకశాఖ యూనిట్లలో మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. అందులోభాగంగా విజయవాడ భవానీపురంలోని హరిత బెరంపార్క్ (పున్నమి హోటల్)లో మొక్కలను నాటుతామన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి పర్యాటక కేంద్రం పచ్చదనంతో కళకళలాడేలా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈ ఏడాది 'ఒక యూనిట్ ఒక మొక్క–ఒక హరిత బాధ్యత' అనే నినాదంతో వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని వివరించారు.

ఫిట్స్‌తో పశ్చిమబెంగాల్ వాసి మృతి

మధురానగర్(విజయవాడసెంట్రల్): పశ్చిమబెంగాల్‌కు చెందిన తాపీమేస్త్రి ఫిట్స్‌తో మృతి చెందిన ఘటన భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమబెంగాల్‌కు చెందిన బజాల్ హేమరామ్ తాపీ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. అమరావతిలో పనులు ఉన్నాయని తెలియటంతోపాటు ఇక్కడకు వచ్చారు. ఈనెల 1వ తేదీన అమరావతికి వెళ్లగా అతడికి తరచూ ఫిట్స్ వస్తుంటాయని తెలిసి, పని లేదని చెప్పారు. దీంతో ఈనెల 3వ తేదీన వారి స్వగ్రామం వెళ్లేందుకు తన సోదరుడు శంకర్ హేమారామ్‌తో కలిసి రైల్వేస్టేషన్‌కు వెళ్లారు. టికెట్ తీసుకుని రైలు కోసం ఎదురు చూస్తుండగా బజాల్ హేమారామ్ ఎటో వెళ్లిపోయాడు. దీంతో ఆయన కోసం గాలిస్తుండగా రాత్రి 11 గంటలకు ఫోన్ వచ్చింది. భవానీపురం స్వాతి సెంటర్ మసీదు సమీపంలో హేమారామ్ పడిపోయి ఉన్నారని గుర్తుతెలియని వ్యక్తి చెప్పారు. దీంతో అక్కడికి వెళ్లి చూడగా హేమారామ్ మృతి చెంది ఉన్నాడు. నుదుటిపై రోడ్డు దెబ్బలు తగిలి ఉండటంతో ఫిట్స్‌తో చనిపోయి ఉంటారని భావిస్తున్నారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టమ్‌కు తరలించారు.

లడ్డూ, అన్నప్రసాద నాణ్యతపై ఈవో ఆరా



భక్తులతో కలిసి భోజనం చేస్తున్న ఈవో శీనానాయక్



అన్నప్రసాద నాణ్యతను అడిగితెలుసుకుంటున్న ఈవో

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో నిత్యం జరిగే అన్న ప్రసాద వితరణను నాణ్యతతో అందించాలని ఈవో శీనానాయక్ ఆదేశించారు. మహా మండపం రెండో అంతస్తులోని ఉచిత అన్న ప్రసాద వితరణ, గ్రౌండ్ ఫ్లోర్‌లోని లడ్డూ, పులిహోర ప్రసాద విక్రయ కౌంటర్లను బుధవారం ఆయన పరిశీలించారు. తొలుత మహామండపం రెండో అంతస్తుకు చేరుకున్న ఈవో శీనానాయక్ అన్నప్రసాద నాణ్యతపై భక్తులతో మాట్లాడారు. అమ్మవారి ప్రసాద పంపిణీ సంతృప్తికరంగా సాగుతోందని పలువురు భక్తులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఈవో భక్తుల మధ్య కూర్చుని అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం దేవస్థాన సిబ్బంది భక్తుల నుంచి సేకరిస్తున్న అభిప్రాయాల పుస్తకాన్ని పరిశీలించారు. భక్తుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా వారికి సంతృప్తికరంగా అమ్మవారి ప్రసాదాన్ని అందించాలని సూచించారు. అనంతరం గ్రౌండ్‌ఫ్లోర్‌లోని ప్రసాద విక్రయ కౌంటర్లను తనిఖీ చేశారు. కౌంటర్ల నుంచి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని పర్యవేక్షకులను ఆదేశించారు. అంతకుముందు ఆలయ ప్రాంగణంలోని ఉచిత ప్రసాదాల పంపిణీని ఈవో పరిశీలించారు. ప్రసాదాల పంపిణీ కేంద్రం వద్ద అపరిశుభ్ర వాతావరణం కనిపించడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయ పరిసరాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈవో వెంట ఏఈవో జంగం శ్రీనివాసరావు, డీఈ రవీంద్ర ఉన్నారు.

ఆస్పత్రి పునర్నిర్మాణ పనులు ప్రారంభం

వించిపేట(విజయవాడపశ్చిమ): స్థానిక 50వ డివిజన్‌లోని నగరపాలకసంస్థ ఆయుర్వేద ఆసుపత్రి పునర్నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ బోయి సత్యబాబు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఘవరెడ్డి రోడ్డులోని ఆయుర్వేద ఆసుపత్రి శిథిలావస్థకు చేరుకోవడంతో రూ.12లక్షలతో పునర్నిర్మాణ పనులు చేపట్టినట్లు వివరించారు. పనుల్లో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఏఈ శ్రీనివాస్, డాక్టర్ రవీంద్రబాబు, స్థానికులు ఈది నాగేశ్వరరావు, గుడిమెట్ల శివ, రాంబాబు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ :: ఎన్.టి.ఆర్.

రిజిస్టర్డ్ కార్యాలయం: [illegible] గవర్నర్ పేట, విజయవాడ – 520002.

నిత్యావసర సరుకుల రెండవ దశ (స్టేజ్-II) రవాణా టెండర్ ప్రకటన – సవరణ

టెండర్ నోటీసు నం. PDS / Stage-II / APSCSCL-NTR/2025-27 తేది: 04.06.2025

[illegible]

[illegible]	తేది మరియు సమయం
[illegible]	05.06.2025 ఉ.10.30 గం.ల నుండి
[illegible]	20.06.2025 [illegible]
[illegible]	20.06.2025 [illegible]
[illegible]	21.06.2025 ఉ.10.30 గం.ల నుండి
[illegible]	22.06.2025 [illegible]

[illegible] AP eprocurement [illegible] (website address: https://apeprocurement.gov.in) [illegible] APTS [illegible] + GST @ 18% [illegible] DISTRICT CIVIL SUPPLIES MANAGER, APSCSCL, NTR [illegible] www.apeprocurement.gov.in [illegible] EMD [illegible]

జాయింట్ కలెక్టర్ & ఇ.వో., [illegible] ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ